జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
ఆదివారం 28 సెప్టెంబర్ 2025 పేజీలు : 14



2 లో..

సంకల్పం ఉంటే.... సాధ్యం కానిది ఏది లేదు..!

# యువతకు పెద్ద ఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు

**వివిధ సాంకేతిక కోర్సులలో శిక్షణ పొందడం ద్వారా ఉద్యోగాలు పొందవచ్చు**

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**ఐటిఐ ప్రాంగణంలో సుమారు 42.5 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ కేంద్రాన్ని ప్రారంభం**

2 లో..




నల్గొండ సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి ప్రతినిధి):

వివిధ సాంకేతిక కోర్సులలో శిక్షణ పొందడం ద్వారా ఉద్యోగాలు పొందవచ్చు అని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమా టోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని ఐటిఐ ప్రాంగణంలో సుమారు 42.5 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ కేంద్రాన్ని ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర ముఖ్య మంత్రి ఏ. రేవంత్ రెడ్డి 2400 కోట్ల రూపాయల వ్యయంతో 65 ఏటిసి కేంద్రాలను వర్చువల్ పద్ధతిలో ప్రారంభించిన అనంతరం నల్గొండలో మంత్రి నల్గొండ ఏ టి సి ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు ...మిగతా 2లో

## సంగెం భీమలింగం వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న మూసి

వలిగొండ సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి ప్రతినిధి)

ఎగువ ప్రాంతంలో రెండు రోజులుగా ఎడతెరిపిలేకుండా కురిస్తున్న భారీ వర్షాలకు మండలం మీదుగా ప్రవహిస్తున్న మూసి ఉధృతంగా ప్రవహిస్తుంది. మండలంలోని సంగెం భీమలింగం వద్ద , మండలంలోని వేములకొండ లక్కా పురం మధ్యన ఉన్న మూసి లోలెవల్ వంతెనల పై నుండి నీరు ఉధృతంగా ప్రవహిస్తుండగా అధికారులు అప్రమత్తమై ప్రయాణికులకు రాకపోకలు నిలిపివేశారు.



## ఆర్టీసీ ఎండిగా సర్వేల్ పూర్వ విద్యార్థి నాగిరెడ్డి

సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 27, (ప్రజాజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ ఎండిగా సర్వేల్ పూర్వ విద్యార్థి ఐపీఎస్ వై నాగిరెడ్డి నియమితులయ్యారు. ఇప్పటికే సర్వేలు గురుకులంలో చదువుకున్న అనేకమంది పూర్వ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి పాఠశాలకు ఎంతో పేరు ప్రఖ్యాతలు తెస్తున్నారు. ఇప్పటి వరకు అగ్నిమాపక శాఖ లో పనిచేస్తున్న వై నాగిరెడ్డి ని శనివారం ప్రభుత్వం ఆర్టీసీ ఎండిగా బదిలీ చేసింది. నాగిరెడ్డి 1985 లో పదవ తరగతి



వరకు సర్వేలు గురుకుల పాఠశాలలో చదువుకు న్నారు. ఇప్పటికే పలువురు సర్వేలు పూర్వ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉన్నత పదవులలో కొనసాగుతూ వస్తున్నారు. టీజీపీఎస్సీ చైర్మన్ గా పనిచేస్తున్న బుర్ర వెంకటేశం కూడా సర్వేల్ పూర్వ విద్యార్థినే. ఇప్పటికే మహేందర్ రెడ్డి రాష్ట్ర డిజిపిగా, టీజీపీఎస్సీ చైర్మన్ గా పనిచేసి రిటైర్మెంట్ అయ్యారు. అనేకమంది దేశ విదేశాలలో ఇంజనీరింగ్ వైద్య రంగాలలో సేవలు అందిస్తున్నారు.

## బతుకమ్మ ఉత్సవాలలో పాల్గొన్న రవాణా శాఖ ఉద్యోగులు

నల్గొండ టౌన్ సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)

బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా నల్గొండ ఎంజి కాలేజ్ మైదానంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేడుకలలో బశనివారం నల్లగొండ రవాణా శాఖ నల్లగొండ ఆధ్వరంలో పెద్ద ఎత్తున బతుకమ్మలను పేర్చి, సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్ర ్మ ంలో ప్రాంతీయ అధికారి, వాణి, లావణ్య, ప్రియా, అధికారులు కొండయ్య, ఏవో రవీందర్, విరస్వామి,తదితర సిబ్బంది పాల్గొన్నారు.





## తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకి ప్రతీక బతుకమ్మ పండుగ

2 లో..

అంబరానింటిన బతుకమ్మ సంబరాలు

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

# సంకల్పం ఉంటే.... సాధ్యం కానిది ఏది లేదు..! ఎంపీ రఘువీర్ రెడ్డి

**హాలియాలో ఏ టి సి సెంటర్ ను ప్రారంభించిన ఎంపీ**

**హాలియా,సెప్టెంబర్27(ప్రజా జ్యోతి)**

సంకల్పం ఉంటే సాధ్యం కానిది ఏది లేదని నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి అన్నారు.గ్రామీణ యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకే ప్రభుత్వం నూతనంగా ఏటిసి సెంటర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అనుముల ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో నూతనంగా నిర్మించిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) ను శనివారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని యువతకు



అందించేందుకు తమ ప్రభుత్వం అధిక నిధులు కేటాయించిందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో యువత నైపుణ్యం కలిగి ఉంటారని వీరిలో మరింత సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు ఏటిసి సెంటర్లు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.రాష్ట్రంలో మరిని సాంకేతిక నైపుణ్య కేంద్రాలను ఏర్పాటు చేసి యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో సాంకేతిక విద్యా కేంద్రాలను అభివృద్ధి పరుస్తున్నట్లు వివరించారు. కార్పొరేట్ సంస్థల్లో ఉపాధి పొందేందుకు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ఏటీసీ సెంటర్ల ను ఏర్పాటుకు ప్రముఖ కార్పొరేట్ సంస్థ టాటా కంపెనీ ముందుకు రావడం అభిన ందనీయమన్నారు. ఏటిసి కేంద్రాల్లో శిక్షణ కలిగిన అధ్యాపకులు అందుబాటులో ఉంటారని తెలిపారు.అనంతరం ఆయన అనుముల గ్రామంలో చెక్ డ్యామ్ ను పరిశీలించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్,మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ రామదుర్గా రెడ్డి,పట్టణ పార్టీ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి,మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గౌని రాజా రమేష్ యాదవ్,పోషం వెంకట్ రెడ్డి కుందూరు రాజేందర్ రెడ్డి,ఇరిగి పెద్దులు, కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున్ మజహార్ మొయినుద్దీన్ ,నకిరేకంటి సైదులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలి

**హాలియా,సెప్టెంబర్27(ప్రజా జ్యోతి)**

కనకదుర్గ రి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని నల్లగొండ కుందూరు ఎంపీ రఘువీర్ రెడ్డి అన్నారు.శనివారం హాలియా పట్టణంలోని నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన ఫ్రెండ్స్ యూత్ నవగణపతి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన నవరాత్రి ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో బాగుపడాలని కోరారు కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, కాకునూరి నారాయణ గౌడ్,రాజా రమేష్ యాదవ్,పాండు నాయక్,పాదిల కృష్ణ, చవ్వాకుల రాజు,వడ్డే సతీష్ రెడ్డి,గడ్డం సోము,రావులపాటి ఎల్లయ్య,వర్కాల సుధాకర్ రెడ్డి, నిమ్మల జనార్దన్ రెడ్డి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# యువతకు పెద్ద ఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు

(మొదటి పేజీ తరువాయి)





చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ టాటా సహకారంతో ఏటీసీలు ఏర్పాటు చేయడం జరిగిందని, నల్గొండ ఏ టి సి ని సుమారు 42.5 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. సమాజంలో నిరుద్యోగ సమస్య వల్ల యువత పక్కదారి పడుతుందని గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి యువతకు పెద్ద ఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఏటీసీలను ఏర్పాటు చేశారని, యువతకు టీఎస్పీఎస్సీ ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తునే ఒక వైపు ప్రైవేట్ సెక్టార్ లో కూడా ఉద్యోగ ఉపాధి అవకాశాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్నదని తెలిపారు. యువత కష్టపడి చదవాలని, తద్వారా ఉద్యోగాలు సాధించవచ్చని అన్నారు. ఏ టి సి పక్కనే 20 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటుచేసిన న్యాక్ భవనంలో మహిళలకు పెద్ద ఎత్తున శిక్షణ కార్యక్రమాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు." మీ భవిష్యత్తు మీ కష్టం పైన ఆధారపడి ఉంది. అందువల్ల నాలుగు సంవత్సరాలు బాగా కష్టపడి చదువుకుంటే 40 సంవత్సరాలు సుఖపడతారు" అని ఈ సందర్భంగామంత్రి యువతకు తెలిపారు. నల్గొండ జిల్లా జల సంరక్షణలో జాతీయ అవార్డు సాధించడం పట్ల ఆయన జిల్లా కలెక్టర్. ఇలా త్రిపాఠి ని అభినందించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఒకేషనల్ శిక్షణ ఉంటే ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు. డిగ్రీ ఇతర చదువుల ద్వారా మాత్రమే కాకుండా సాంకేతిక విద్య ద్వారా ప్రభుత్వ ఉద్యోగం తో పాటు, ప్రైవేటు ఉద్యోగాలు పొందవచ్చు అన్నారు. ఏటీసీలలో శిక్షణ పొందిన వారికి భవిష్యత్తులో పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ సి నెల్లికంటి సత్యం, జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవర్, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి జిల్లా ఉపాధి కల్పనాధికారి పద్మ, ఏ టి సి ప్రిన్సిపల్ నరసింహా చారి,లైబ్రరీ చైర్మన్ ఆఫీజ్ ఖాన్, డిసిసి డైరెక్టర్ సంపత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్,టి జి ఐ ఐ సి జోనల్ మేనేజర్ సంతోష్ కుమార్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకి ప్రతీక బతుకమ్మ పండుగ

**అంబరానింటిన బతుకమ్మ సంబరాలు**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**సూర్యాపేట కలెక్టరేట్,సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి):**

శనివారం కలెక్టరేట్ కార్యాలయం ఆవరణంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సతీమణి తో కలిసి పాల్గొని గౌరమ్మ కి పూజ నిర్వహించి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచంలో పూలను పూజించే సంస్కృతి మన తెలంగాణ లోనే వుందని,మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మను అలకరించి గుమ్మడి బొడ్డెమ్మ, పసుపు గౌరమ్మ కొలువు దీరగా బతుకమ్మ చుట్టూ మహిళలు పాటలు పాడుతూ ఆటలు ఆడుతూ ఆడబిడ్డలు వైభవంగా బతుకమ్మ పండుగ చేయటం కనువిందుగా ఉందని అన్నారు.ప్రజలందరూ ఆనందంగా నవ్వుతూ,సుఖ సంతోషాలతో జీవించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.కలెక్టరేట్ మహిళా ఉద్యోగులతో కలిసి కలెక్టర్ సతీమణి బతుకమ్మ ఆడినారు.కలెక్టరేట్ ప్రాంగణం అంత బతుకమ్మ ఆడుతూ పాటలు పాడటంతో వేడుకలు అంబరాన్ని అంటాయి.బతుకమ్మ వేడుకలలో మొదటి బహుమతి మహిళ, శిశు సంక్షేమ శాఖ కు, ద్వితీయ బహుమతి డి ఆర్ డి ఏ శాఖ కు, తృతీయ బహుమతి ఐ డి ఓ సి (డి ఎం హెచ్ ఓ, ట్రెజరి, బాల సద న్, రెవిన్యూ ) సిబ్బంది కి ,ప్రత్యేక బహుమతి టి ఎస్ ఎస్ కళాకారులకు కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ కె సీతారామారావు,డి డబ్ల్యూ ఓ దయానందరాణి,డి సి ఓ పద్మ, పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి,అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సంధ్య పారామెడికల్ కళాశాలలో, ఘనంగా బతుకమ్మ వేడుకలు



**భువనగిరి,సెప్టెంబర్**

(ప్రజాజ్యోతి)భువనగిరి పట్టణం లోని సంధ్య పార మెడికల్ కళాశాల లో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల కరెస్పాండంట్ సింగణబోయిన మల్లేశం, ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గోద సంపత్ కుమార్ మాట్లాడుతూ,బతుకమ్మ అనేది స్త్రీల పండుగ. అని ఈ పండుగలో మన తల్లులు,అక్కాచెల్లెళ్ళు అమ్మాయిలు పూలతో అందంగా, బతుకమ్మను అలంకరించి ఆడిపాడుతూ భక్తి,ఆనందాలతో జరుపు కుంటారని అన్నారు. బతుకమ్మలో ఉపయోగించే పూలన్నీ ఆయుర్వేద గుణాలు కలిగినవే. ఇది ప్రకృతికి మనం ఇచ్చే కృతజ్ఞత, తల్లితనానికి ఇచ్చే గౌరవమని ఆయన అన్నారు. అలాగే కరెస్పాండెంట్ మల్లేశంమాట్లాడుతూ ఈ బతుకమ్మ పండుగలో గ్రామం ఊరు,నగరం అన్న తేడా లేకుండా అందరూ కలిసి పాడుతూ,నృత్యం చేస్తూ సమాజంలో ఐక్యత, సోదరభావం పెంచుకుంటారని అన్నారు. బతుకమ్మలో స్త్రీ శక్తి, సాంప్రదాయం,సంస్కృతి తెలంగాణ గౌరవం ప్రతిబిం బిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు నాన్సి,సారిక,హర్ష వర్ధిని విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సనా కాలేజీలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**కోదాడ టౌన్, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలోని సనా ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా పీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు లు బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. కళాశాల విద్యార్థులు తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను ఒక చోట ఉంచి బతుకమ్మ పాటలకు ఉత్సాహంగా ఆడి పాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ పండగ సంస్కృతి సాంప్రదాయానికి ప్రతి కా అని మహిళలు పూలను పూజించే పండుగ గొప్ప పండుగ అన్నారు. విద్యార్థులకు పండుగ



విశిష్టతలు తెలిసే విధంగా కళాశాలలో బతుకమ్మ వేడుకలు నిర్వహించిన డైరెక్టర్ నవమన్,యాజమాన్యాన్ని ఈ సందర్భంగా వారు అభినందించారు. విద్యార్థులు దేవీ నవరాత్రుల అమ్మవారి అవతారంలో అలరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కోదాడకు చేరిన జన చైతన్య బైక్ యాత్ర

## డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ వినూత్న ప్రచారం

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి




**కోదాడ టౌన్, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి):**

యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని సూర్యాపేటకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ రాష్ట్రవ్యాప్తంగా వినూత్న ప్రచారం చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన జనచైతన్య బైక్ యాత్ర 1000 కిలోమీటర్లు పర్యటించి శనివారం కోదాడకు చేరుకుంది. ఈ సందర్భంగా కోదాడ ప్రాంతంలోని రద్దీగా ఉండే పలు కూడాళ్లలో ద్విచక్ర వాహనంపై మైక్ పెట్టుకుని ప్రజలకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ముఖ్యంగా యువత గంజాయి, డ్రగ్స్ మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా భవిష్యత్తుపై దృష్టి పెట్టి ఉన్నత విద్యలు అభ్యసించి తమపై తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశయాలను నెరవేర్చాలన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పని చేస్తూనే తాను సమాజాన్ని చైతన్య పరచడానికి తన వంతుగా సామాజిక సేవ కార్యక్రమంలో భాగంగా సెలవు దినాల్లో యువత సక్రమ మార్గంలో నడిచేందుకు మెరుగైన సమాజం నిర్మాణం కోసం తన వంతు కృషి చేస్తున్నట్టు తెలిపారు.

# అన్ని వర్గాల ప్రజలు కుల నిర్మూలనకు ఉద్యమించాలి

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి)**




స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాల కాలంలో కూడా దళితులపై దాడులు, అత్యాచారాలు, హత్యలు, వివక్షత, దోపిడీకి గురవుతున్న వాళ్ళందరూ సంఘటితమై సమరశీల పోరాటాలను నిర్మించాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పోచంపల్లి పట్టణ నాయకులు పగడాల శివ పిలుపు నిచ్చారు. శనివారం రోజన మహాత్మా జ్యోతిబాపూలే స్థాపించిన సత్యశోదక్ సమాజ్ 152వ వార్షికోత్సవం సందర్భంగా కుల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని నేటి యువత ఉద్యమించాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో పోతగల నర్సింహా, బాలయ్య, వెంకటమ్మ,మంజుల,మోష తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు లో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**ఆత్మకూర్ ఎం సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)**

మండల కేంద్రంలోని పద్మశాలి సంఘ భవనంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఘనంగా నిర్వహించారు. బాపూజీ చిత్ర పటానికి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ బీసీ బిడ్డల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. మాజీ మంత్రిగా చేనేత రంగ అభివృద్ధికి విశేష కృషి చేశారని గుర్తుచేశారు. ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గొప్ప బహుమతిగా అభివర్ణించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలుపుతూ బాపూజీ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు తౌర్ర విష్ణు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు కోడిత్యాల నరేందర్ గుప్తా, మాజీ సర్పంచ్ జెన్నాయికోడే నగేష్, గౌరవ అధ్యక్షులు రచ్చ గోవర్ధన్, ఉపాధ్యక్షులు గర్దాస్ లింగయ్య, ప్రధాన కార్యదర్శి ఎలగందుల శ్రీనివాస్, మల్లయ్య, వెంకటేశం, పురుషోత్తం, యాదగిరి, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



# భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలి

**వలిగొండ సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

ప్రభుత్వం స్వాతంత్ర సమరయోధుడు షాహిద్ భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చచాలని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కవిడే సురేష్,ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు ప్రభుత్వన్ని డిమాండ్ చేసారు. శనివారం భగత్ సింగ్ 118వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించి మాట్లాడుతూ భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని, ఆయన చిన్న వయస్సులోనే బ్రిటిష్ సామ్రాజ్యవాదులు గడగడలాడించాడని అన్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో వేముల నాగరాజు, ద్యానబోయిన యాదగిరి,అనగంటి గణేష్,తుర్కపల్లి సాయి,బుగ్గ ఉదయ్,సాయి, భోనగిరి సాయి, నరేష్,ఉదయ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



# ఆలేరు ఐటీఐలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ఘనంగా ప్రారంభం

**ఆలేరు, సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి):**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలోని ప్రభుత్వ ఐటీఐలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌ను ఉపాధి మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో టాటా టెక్నాలజీ సౌజన్యంతో శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య, రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, చైర్పర్సన్ బండ్రు శోభారాణి సెంటర్‌ను ఆవిష్కరించి, ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వివిధ ప్రదర్శన స్టాల్స్‌ను పరిశీలించి, సాంకేతిక పరికరాలను వీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారంలో వీక్షించారు. ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, తెలంగాణ రైజింగ్ దిశలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనలతో రాష్ట్రంలోని ప్రతి ఐటీఐని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌గా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం సంకల్పించిందని తెలిపారు. ఆధునిక శిక్షణతోపాటు నైపుణ్యాభివృద్ధి కల్పించి, యువతకు మరిన్ని ఉద్యోగావకాశాలు అందించడం లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం అని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుకు సాంకేతిక సహకారం అందిస్తున్న టాటా టెక్నాలజీ ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సెంటర్ ఆలేరు నియోజకవర్గ యువతకు, నిరుద్యోగులకు కొత్త అవకాశాలకు వేదిక కానుంది అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ భాస్కర్ రావు, ఐటీఐ ప్రిన్సిపల్ హరికృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పద్మ వెంకటస్వామి, కాంగ్రెస్ నాయకులు ఉపేందర్ రెడ్డితో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో జిల్లాలోనే ప్రథమ స్థానం- సింగిల్ విండో చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి)**



గత రబీ సీజన్లో ధాన్యం కొనుగోలు కాంటల ద్వారా మూడు లక్షల 60 వేల క్వింటల ధాన్యం కొనుగోలు చేసి జిల్లాలోని ప్రథమ స్థానంగా నిలిచామని సింగిల్ విండో చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి అన్నారు. భూదాన్ పోచంపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అర్ధ వార్షిక మహాసభలు శనివారం రోజున చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు లేకుండా నూతనంగా షెడ్లను నిర్మాణం చేసి అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలియజేసారు. గత ఐదున్నర సంవత్సరాలుగా ఏర్పడిన కమిటీతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యవసాయ సహకార సంఘాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లామని వారు తెలిపారు. ఇందులో భాగంగా సొంత నిధులతో పహారీ గోడ గోదాము 50 లక్షల నిధులతో నిర్మించుకొని సంస్థ అభివృద్ధిలో ముందున్నామని, ప్రతి రైతుకు రుణాల విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో రుణాలు అందించామని, సంస్థ అభివృద్ధి కోసం కమిటీ సభ్యుల సహకారంతో రైతుల సహకారంతో పదవీకాలం పూర్తిగా సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మద్ది అంజిరెడ్డి, కార్యదర్శి సద్ది పల్లి బాల్ రెడ్డి, డైరెక్టర్లు మద్ది చంద్రారెడ్డి, నల్ల కిష్టమ్మ, రామస్వామీ చంద్రశేఖర్ రెడ్డి, సిద్ధగొని రాజ మల్లేష్ గౌడ్, మహిళ గణేష్, ఏనుగు శ్రీనివాస్ రెడ్డి, కుసుకుంట్ల అలివేలు మంగ కొండల్ రెడ్డి, ఎడ్ల సహదేవ్, కంబాలపల్లి సత్తయ్య యాదవ్, గుర్రం నర్సిరెడ్డి, సిబ్బంది శ్రీధర్ పాల్గొన్నారు.

# శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

ఆత్మకూర్ ఎం సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి)

ఆత్మకూరు గ్రామ పంచాయతీ ఫంక్షన్ హాల్‌లో శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో సంధ్య మల్టీ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ భువనగిరి వారి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం జరిగింది. సుమారు 500 మందికి పైగా రోగులు పరీక్షలు చేయించుకోగా ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శివాజీ యువజన మండల అధ్యక్షులు మజ్జిగ నరేష్ ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు యువజన నాయకులు గ్రామ ప్రజలు శిబిరానికి హాజరై అభినందించారు.



# వృద్ధాశ్రమంలో పండ్లు బ్రెడ్ పంపిణీ చేసిన ఆర్పిఎఫ్ సబ్ ఇన్స్పెక్టర్ కిష్టయ్య

**భువనగిరి, సెప్టెంబర్ 27**

(ప్రజాజ్యోతి)ఆర్,పి,ఎఫ్,ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భువనగిరి జిల్లా కేంద్రంలోని రాయగిరి లో,ఉన్న సహృదయ అనాధాశ్రమంలో,సబ్ ఇన్స్పెక్టర్,కె,కిష్టయ్య ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్లు మరియు బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆర్పీఎఫ్,రైల్వే ఆస్తులను కాపాడు తుందని మరియు,ట్రైన్ లో ప్రయాణించే,ప్రయాణికుల భద్రత చూసుకుంటుందని ఆర్పిఎఫ్ పోలీసులు ఉన్నారని ప్రయాణికులు సురక్షితంగా,ట్రైన్లలో ప్రయాణం చేస్తున్నారని అన్నారు. అలాగే అనాధరాశ్రయ వృద్ధులు మాట్లాడుతూ ఆర్పీఎఫ్ సిబ్బంది మాకు పండ్లు మరియు బ్రెడ్ తినే ఆహార సామాగ్రి అందించినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్పీఎఫ్, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ మంజుల,కానిస్టేబుల్ కిషోర్ కుమార్,ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నేటి యువతకు బాపూజీ ఆదర్శం

## నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి

**హాలియా, సెప్టెంబర్27(ప్రజా జ్యోతి)**

నేటి యువతకు కొండా లక్ష్మణ్ బాపూజీ ఆదర్శమని నల్లగొండ జిల్లా ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి అన్నారు. శనివారం హాలియా పట్టణ ప్రధాన సెంటర్లో కొండా లక్ష్మణ్ బాపూజీ



జయంతి వేడుకలను మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్లగొండ ఎంపీ రఘువీర్ రెడ్డి హాజరై ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపూజీ మూడు తరాల ఉద్యమ వారధిగా స్వాతంత్ర పోరాటం నుండి మలిదశ తెలంగాణ ఉద్యమం వరకు సుదీర్ఘకాలం పనిచేసిన మహా నాయకుడని కొనియాడారు. తన సర్వస్వాన్ని ప్రజల కోసం త్యాగం చేసిన మహా నాయకుడు అన్నారు. యువకులను విద్యార్థులను చైతన్యం చేసిన బాపూజీ నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,కాకునూరి నారాయణ గౌడ్, నిడమనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం,గౌని రాజారమేష్ యాదవ్,కుందూరు రాజేందర్ రెడ్డి,వెంపటి శ్రీనివాస్, రావుల రాంబాబు,జూపల్లి శ్రీనివాసులు, మజాహర్ మొయినుద్దీన్,చెరుపల్లి ముత్యాలు,పొదిల కృష్ణ,గడ్డం రమణయ్య,నామిని సుధాకర్ అలుగుల రమణారెడ్డి,వర్కాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



ఆలేరు, సెప్టెంబర్ 27(ప్రజా జ్యోత): ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 110 జయంతి పురస్కరించుకొని శనివారం ఆలేరు పట్టణంలోని బాబూజీ విగ్రహానికి పద్మశాలి సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు పట్టణ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి చిక్క శ్రవణ్‌కుమార్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఉద్యమమే ఊపిరిగా జీవించిన ఉద్యమ కాగడ, పద్మశాలి ముద్దుబిడ్డ శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారి జీవితం ప్రతి తెలంగాణ పౌరునికి స్ఫూర్తిదాయకం అని పేర్కొన్నారు. ఒక మారుమూల గ్రామంలో జన్మించి భారత స్వాతంత్ర ఉద్యమం, నిజాం వ్యతిరేక ఉద్యమం, తెలంగాణ తొలి మరియు మలిదశ ఉద్యమాలతో పాటు చేనేత సహకార ఉద్యమానికి తన ఊపిరి అర్పించిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని గుర్తు చేశారు. ఆశయం, ఆవేశం, ఆకాంక్ష, ఉద్యమం కలగలిసిన వ్యక్తిత్వమే బాపూజీది. ఆయన ఇంటిపేరుకు తగ్గట్టే గుణాలు కూడా కొండంత ఉన్నాయని కొనియాడారు. శాంతియుత మార్గంలో తెలంగాణ ఉద్యమాన్ని నడిపి తెలంగాణ జాతిపితగా నిలిచారని శ్రవణ్‌కుమార్ స్మరించారు.

# కులనిర్మూలన పోరాటాలను వర్గపోరాటంలో భాగంగా తీవ్రతరం చేయాలి



ఆలేరు, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి):కుల నిర్మూలన పోరాటాలను వర్గ పోరాటంలో భాగస్వామ్యం చేసి తీవ్రతరం చేయాలని అఖిల భారత రైతు.కూలీ సంఘం(ఏ ఐ కె ఎం ఎస్) రాష్ట్ర అద్యక్షులు మామిడాల బిక్ష పతి అన్నారు. మహాత్మా జ్యోతిబాపూలే స్థాపించిన సత్య శోధక్ సమాజ్ 152 వ వార్షికోత్సవ పురస్కరించుకొని శనివారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిక్ష పతి మాట్లాడుతూజ్యోతిరావు పూలే సమాజ మార్పుకు ముఖ్యంగా కులం ఎలా పై చేయి సాధించి పాలకులు ప్రజలను ఏ విధంగా అన్యాయాలకు, అణిచివేతకు, దోపిడీ, పీడనలకు గురిచేస్తున్న సమయంలో చేసిన కృషిని వివరించారు. జ్యోతిబాపూలే ప్రజలందరికీ చదువు ఉండాలని,సమాజంలో సగర్వంగా జీవించాలని భావించి, తన భార్య సావిత్రి బాయి కి చదువు నేర్పించాడని, సావిత్రీ బాయి తోటి మహిళలను కూడగట్టి అక్షర జ్ఞానం చేసిందని ఈ సమయంలో సావిత్రి బాయి అనేక ఎదుర్కొన్నదని అన్నారు. నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ, అమిత్ షా బీ జే పీ ప్రభుత్వం మనువాద బ్రాహ్మణీయ ఆధిపత్యాన్ని అవలంభిస్తోందని,ప్రశ్నించే వారిని అణిచివేయడమే లక్ష్యంగా ఎంచుకుని పనిచేస్తుందని,రాజకీయ ప్రత్యర్థులను టార్గెట్ చేస్తూ తప్పుడు కేసులు నమోదు చేసి ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గ్రామ కార్యదర్శి గడ్డం నాగరాజు,ప్రజా సంఘాల నాయకులు మామిడాల బాల మల్లేష్, కొంగరి యాదమ్మ, తలారి వెంకటేష్, యెర్రం బెల్లి అయిలయ్య, మలగ సాయి, మామిడాల భాను, మామిడాల మధు, సంతోష,గడ్డం లక్ష్మి పాల్గొన్నారు.

## వైష్ణవి కళాశాలలో ఘనంగా స్వాగతోత్సవ వేడుకలు

**భువనగిరి,సెప్టెంబర్ 27**

(ప్రజాజ్యోతి)భువనగిరి పట్టణం లోని శ్రీ వైష్ణవి,జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు,ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది.ఈ వేడుకలకు ముఖ్య అతిదులుగా పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్.మరియు కళాశాల చైర్మన్ పడాల శ్రీనివాస్ హాజరయ్యారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఇంటర్ మీడియట్ లో విద్యార్థులు కష్టపడి కాకుండ ఇష్టపడి చదివి మంచి మార్కులు సాధించి కళాశాల టాపర్ గా నిలవాలని అన్నారు.అదే విధంగా పడాల శ్రీనివాస్ మాట్లాడుతూ తమ కళాశాల లో చదివే విద్యార్థులుజే ఈఈ నీట్ లో సీట్లు సాధించిఉన్నత స్థానం లో నిలవాలని అన్నారు. ప్రస్తుతం గ్రూప్ 2లో ఇతర కష్టపడి ఏ రకంగా ఉద్యోగాలు సంపాదించారో ఆ రకంగా మీరు కూడా పెద్ద పెద్ద ఉద్యోగాలు సంపాదించాలని అన్నారు.అలాగే విద్యార్థులు చేసిన నృత్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమం లో కళాశాల డైరెక్టర్ గడ్డం సోమ్ చంద్ ప్రిన్సిపాల్ మధిర మల్లేశం అధ్యాపకులు రవికుమార్ జోసెఫ్,శ్రీనివాస్,మల్లేశం పాషా స్వామి పాల్గొన్నారు.



# రేబిస్ వ్యాధి పై వెన్నెల హాస్పిటల్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ..డాక్టర్ నరేష్ మామిడి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి):**

ప్రాణాంతకమైన రేబిస్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కేంద్రంలోని వెన్నెల హాస్పిటల్ జనరల్ అండ్ ఛాతి వైద్య నిపుణులు డాక్టర్ నరేష్ మామిడి అన్నారు.సెప్టెంబర్ 28న వరల్డ్ రేబిస్ డే సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలో వెన్నెల హాస్పిటల్ ఆధ్వర్యంలో రేబిస్ వ్యాధి నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధుల్లో అత్యంత ప్రమాకరమైన వ్యాధి రేబీస్ అన్నారు.వీధి,పెంపుడు కుక్కలకు రేబిస్ నిరోధక వ్యాక్సిన్ వేయించాలని పేర్కొన్నారు.కుక్కలు,ఇతర జంతువులు కొరికినా,గీరినా వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు.ప్రజలకు రేబిస్ నివారణ గురించి తెలిపేందుకే అవగాహనా ర్యాలీ నిర్వహించినట్లు చెప్పారు.పిల్లి,కోతి కరిచినా కూడా రేబిస్




వ్యాధి రావచ్చని నిర్లక్ష్యం చేయవద్దని తెలిపారు.పెంపుడు జంతువులతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వెన్నెల ఆసుపత్రి డైరెక్టర్లు బయ్య నారాయణ యాదవ్, బయ్య దయాకర్ యాదవ్,ఆసుపత్రి సిబ్బంది నాగరాజు, రియాజ్, నజీర్,చైతన్య,పవన్,సాయి, పాల్గొన్నారు

# వినూత్న డిజైన్లను రూపొందించి చేనేతలు అభివృద్ధి చెందాలి - ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి




**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి)**

మార్కెట్ అనుగుణంగా చేనేత కళాకారులు వినూత్న డిజైన్లను రూపొందించి చేనేత పరిశ్రమను మరింత అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. పురపాలక కేంద్రంలోని చేనేత సహకార సంఘం 69వ వార్షిక 67వ సర్వసభ్య సమావేశం చైర్మన్ భారత వాసుదేవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సహకార జెండాను ఆవిష్కరించి, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి పురస్కరించుకుని ఆయనకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి హాజరుకగా పిఐసి కమిటీ ఎమ్మెల్యేని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మహాసభలో ప్రవేశపెట్టిన తీర్మానానికి సర్వ సభ్యులు ఆమోదాలు తెలిపారు. 1. సంఘ మిక్స్ సంబంధించిన సంఘ సభ్యులు సంఘం ఎంక్వయిరీ పెట్టించి సంఘానికి ఇబ్బంది అభివృద్ధికి విగాథం కలిగించినందుకు దానిపై చర్చించి వారిపై చర్యలు తీసుకోవాలని సభ తీర్మానం చేశారు. 2. సంఘ సభ్యులు సుమారు 186 మంది సభ్యత్వాలు వారి కుటుంబ సభ్యుల పేరుపై మార్చుటకు సభ ఆమోదించింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని చేనేత సహకార క్యాష్ క్రెడిట్ రుణాలు 40 కోట్ల రుణాలను మాఫీ చేపించేందుకు ఈ సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు సహకరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి మహాజన సంఘం అధ్యక్షులు సీత శ్రీరాములు, చేనేత రాష్ట్ర నాయకులు తడక వెంకటేశ్వర్లు, చేనేత నాయకులు పిల్లలమర్రి శ్రీనివాస్, బడుగు దానయ్య, భారత లవ కుమార్, తడక రమేష్, సీత సత్యనారాయణ, సహకార సంఘం డైరెక్టర్లు సురపల్లి శ్రీనివాస్, అంకం మురళి, సీతా చక్రపాణి, సిద్దుల రామచంద్రన్, గంజి అంజయ్య, గుండు వెంకటేష్, పగడాల బుచ్చమ్మ, భారత భారతమ్మ, మేనేజర్ రుద్ర ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహా లులేని దిశగా భారతదేశం

**పెన్ పహాడ్ మండలం సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి):**

బాల్యవివాహాలు లేని దిశగా భారతదేశం పనిచేస్తుందని ఏఐ డి డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరి ప్రసాదరావు అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో బాల్యవివాహాలు గణనీయంగా ఆడపిల్లల వివాహాలు 69% బాలుర వివాహాలు 72% తగ్గాయని,జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంస్థ విడుదల చేసిన టిప్పింగ్ పాయింట్ టు జీరో ఎవిడెన్స్ టు వర్డ్స్ ఫ్రీ భారత్ అను నివేదిక బాల్య వివాహాలకు వ్యతిరేకంగా బలమైన నిరోధకాలుగా ఎఫ్ఐఆర్ లు న్యాయపరమైన చర్యలు తీసుకోవడం ద్వారా సాధ్యమైంది అని తెలుపుతుందన్నారు .జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ భాగస్వామి అయిన యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ జిల్లా పరిపాలన గ్రామ పెద్దలు,పిల్లల రక్షణ కోసం కమ్యూనిటీ కార్యకర్తల సంబంధంతో పనిచేస్తుందని గత మూడు సంవత్సరాలలో ఎన్నో బాల్యవివాహాలను ప్రాథమిక దశలోనే గుర్తించి నిలుపుదల చేసిందని తెలిపారు. బాల్యవివాహాలను అంతం చేయడానికి తమ సంస్థ,సూర్యాపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అధికారులు , వివిధ సంఘాలతో కలిపి పని చేస్తున్నామని తెలిపారు. 2030 నాటికి పిల్లలపై జరిగే ఈ నేరాన్ని అంతం చేయడంలో విద్య అవగాహన మరియు చట్టపరమైన చర్యలు అనే సాధనాలు కీలకమైనవని ఆయన పేర్కొన్నారు గతవారం దేశవ్యాప్తంగా చేపట్టిన మతాధికారుల బాల్య




వివాహ నిరోధక ప్రతిజ్ఞ సంచలనం సృష్టించిందని, బాల్ వివాహముక్తుభారత్ ప్రచారాన్ని ప్రతి ఒక్కరూ నినాదంగా తీసుకున్నారని 2024లో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన హెూల్ కంట్రీ హెూల్ సొసైటీ ఫర్ బాల్ వివాహ ముక్త్ భారత్ సత్ఫలితాలను అందిస్తుందని తెలిపారు విద్యాపరంగా దేశంలో చేయబడిన సర్వేలో ముప్పైఒక్క శాతం గ్రామాల్లో ఆరు నుంచి పద్దెనిమిది సంవత్సరాల వయసు గల బాలికలు పాఠశాలకు హాజరవుతున్నారని, బాలికల విద్యలు పేదరికం 88% మౌలిక సదుపాయాల కొరత 47% భద్రత 42% మరియు రవాణా లేకపోవడం 24% అడ్డంకులుగా ఉన్నాయని పేర్కొన్నారు ముఖ్యంగా బాల్యవివాహాలకు దారి తీసిన కారణాలలో 91% పేదరికం మైనర్ బాలికకు భద్రత కల్పించడంలో విఫలమవుతామని అభద్రతాభావం తల్లిదండ్రుల్లో ఉన్నట్టు గుర్తించారు బాల్య వివాహం అనే సాంఘిక దురాచారాన్ని అంతం చేయడానికి భారతదేశం అనుసరిస్తున్నటు వంటి విధానాలపై విశ్వాసం వ్యక్తం చేస్తూ జస్ట్ రైట్స్ ఫర్ న్ రవికాంత్ ఇలా అన్నారు వివిధ సవాళ్లు ఉన్నప్పటికీ ప్రజలలో చట్టభయాన్ని తొలగించడానికి రక్షణ మరియు ప్రాసిక్యూషన్ నమూనా దేశవ్యాప్త ఫలితాలను పొందుతుందని పై నివేదిక తెలుపుతుందని రైతంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు

# విజ్ఞాన్స్‌లో అంబరాన్నంటిన " బతుకమ్మ" ముందస్తు "దసరా సంబరాలు"

## సంస్కృతి సాంప్రదాయాలకు విద్యార్థులు వారధిగా నిలవాలి

## - విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వర రావు

## సంప్రదాయ వస్త్రాల్లో మెరిసిన విద్యార్థులు

భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి)








విద్యార్థులు ప్రస్తుత పోటీ ప్రపంచంతో పోటీ పడుతూనే మనదేశ సంస్కృతి సాంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందించడానికి వారధిగా నిలవాలని విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ యెండ్లూరి వెంకట దాసేశ్వర రావు పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలంలోని దేశ్‌ముఖిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో శనివారం రోజున బతుకమ్మ, ముందస్తు దసరా సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా వర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వర రావు మాట్లాడుతూ.. మన పండుగల్లోని విశిష్టతను, శాస్త్రీయతను విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. విద్యార్థులకు సంస్కృతి సంప్రదాయాలపై గౌరవం పెంచాలనే ఉద్దేశంతో వర్సిటీలో అన్ని పండుగలు, ఇతర ప్రాముఖ్య కార్యక్రమాలను వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఇన్‌టెరిమ్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుబ్బారావు మాట్లాడుతూ భారతదేశ సంస్కృతి సంప్రదాయలు ప్రపంచానికే మార్గదర్శకంగా నిలిచాయని అన్నారు. సంస్కారం, జ్ఞాన సంపద ద్వారా ప్రపంచంలో భారతీయులు గౌరవాన్ని పొందుతున్నారని చెప్పారు. సంస్కార వంతులు జీవితంలో అద్భుతంగా రాణిస్తారని, అది విద్యద్వారా ప్రాపిస్తుందన్నారు. అందుకే విద్యార్థులు ఏకాగ్రత, క్రమశిక్షణతో ముందుకు సాగి ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. అభ్యాసం, ఆచరణతో ముందుకు సాగే వారు జీవితంలో ఉన్నతంగా రాణిస్తారన్నారు.అలాగే విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. దాండియా, గర్బా, బతుకమ్మ డ్యాన్స్‌లు, సంగీత వాయిద్యాలతో వర్సిటీ ప్రాంగణమంతా హోరెత్తిపోయింది. విద్యార్థులు, అధ్యాపకులు సాంప్రదాయ దుస్తుల్లో మెరిశారు. ఆహ్లాద వాతవరణంలో వేడుకలు జరుపుకున్నారు. సంబరాల్లో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి



మిర్యాలగూడ, సెప్టెంబర్ 27,( ప్రజాజ్యోతి ):

మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక బీసీ భవనంలో శనివారం కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి కార్యక్రమం మిర్యాలగూడ పద్మశాలి సంఘం కన్వీనర్ పున్నారాములు మిర్యాల నియోజకవర్గ పద్మశాలి సంఘం అధ్యక్షుడు పిల్లల మర్రి రవికుమార్, బీసీ జేఏసీ కో కన్వీనర్ చేగొండి మురళీ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.కొండ లక్ష్మణ్ బాపూజీ తొలి తరం తెలంగాణ ఉద్యమకారుడు అని వక్తలు తెలియజేశారు. వారి ఆశయ సాధనకు ఐకమత్యంగా ఉండి కృషి చేయాలని కోరారు. ఉద్యమం వేదికగా ఆ రోజుల్లో , కుల, మతాలకు అతీతంగా ఉద్యమాలు చేశారని, ముల్కీ నిబంధన ప్రకారం స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని తెలియజేసిన వ్యక్తి అని, మాజీ మంత్రి , తెలంగాణ ఉద్యమంలో ఆఫీస్ కొరకై తన ఇంటిని ఇచ్చిన వ్యక్తి అని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు రాపోలు సత్యనారాయణ, నందిపాడు పద్మశాలి సంఘం అధ్యక్షుడు రావిరాల ప్రకాష్,దువ్వ చంద్రశేఖర్,కొంగరి మహేష్,నక్క సత్యం,తిరుపతయ్య, ఉన్న దయాకర్ సోమ లోకనాథం,వి. రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ ను ఏర్పాటు చేయాలని వినతిపత్రం

## పట్టణంలో మహిళలు అధిక సంఖ్యలో బతుకమ్మ వేడుకలు జరుపుకుంటారు

## మాజీ కౌన్సిలర్ రమేష్

నాగార్జునసాగర్ సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీలో బతుకమ్మ సంబరాలను ఏర్పాటు చేయాలని నందికొండ మున్సిపల్ కమిషనర్ వేణు కి వినతిపత్రం అందజేసిన మాజీ కౌన్సిలర్ రమేష్ జి,శనివారం నందికొండ మున్సిపాలిటీ కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారుల పోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాయితి జానకి రెడ్డి,చంద్రమౌళి నాయక్ తో కలిసి,బతుకమ్మ సంబరాలను నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ చింత వేణు,కు మాజీ కౌన్సిలర్ రమేష్ జి వినతిపత్రం అందజేశారు,ఈ సందర్భంగా ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 30 న మంగళవారం సాయంత్రం హిల్ కాలనీ లో శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో సద్దుల బతుకమ్మను ఏర్పాటు చేయాలి,ఈ బతుకమ్మ వేడుకలు పట్టణంలో మహిళలు అధిక సంఖ్యలో బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తారు,తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలతో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు కావున సత్యనారాయణ స్వామి ఆలయంలో తగు ఏర్పాట్లను చెయ్యాలని ఆయన కోరారు, అలాగే బతుకమ్మ నిమజ్జనాలకు డౌన్ పార్క్ లాంచి స్టేషన్ కృష్ణానది తీరాన నిమజ్జనాలకు తగు లైటింగ్ ఏర్పాట్లు చేయవలని మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేశానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జానకి రెడ్డి, నాయక్,లు ఉన్నారు.



# ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

వలిగొండ సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి ప్రతినిధి)

మండలకేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో శనివారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి సందర్భముగా స్థానిక ఎంపిడిఓ జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యాలయంలో ఆయనతోపాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

వలిగొండ సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి ప్రతినిధి)

మండల కేంద్రంలో శ్యాంసుందర్ వస్త్రాలయం ముందు శనివారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకలు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.గౌరవాధ్యక్షుడు సాయిని యాదగిరి, అధ్యక్షుడు గంజి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు దొంత శ్యాంసుందర్, కోశాధికారి నామాల జగన్మోహన్, డైరెక్టర్ పెండెం విగ్నేష్, కొండా లక్ష్మణ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.ఈ సందర్భంగా పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు గంజి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మొట్టమొదటిసారి మంత్రి పదవిని త్యాగం చేసిన మహనేత డాక్టర్ కొండా లక్ష్మణ్ బాపూజీ అని భారత స్వాతంత్రోద్యమం, నిజాం రాచరికనికి వ్యతిరేకంగా జరిగిన సాయిధ పోరాటం, ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో ఇలా మూడు ఉద్యమాల్లో క్రియాశీలకంగా పని చేసిన తెలంగాణ ఉద్యమ యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. చేనేత సహకార సంఘాల ఏర్పాటుకు బీజం వేసి చేనేత కార్మికుల అభ్యున్నతికి, పద్మశాలీల ఐక్యతకు పాటుపడి మహోన్నతవ్యక్తి,ఆయన రాజకీయంగా ముఖ్యమంత్రి పదవి తృటిలో చేజారిన, గవర్నర్ పదవి ఇస్తామన్న సున్నితంగా తిరస్కరించిన నికార్సైన ప్రజా నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ. ఆయన ఉద్యమ స్ఫూర్తి కొనసాగిస్తూ ఆశయాల సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంజి నారాయణ, బడుగు సత్యనారాయణ, ఐటి పాముల కుమార్, జెల్లా నందయ్య, ఐటిపాముల ప్రభాకర్ గంజి బాలనరసింహ, రాపోలు శ్రీనివాస్, మిరియాల వెంకటేశం, రాపోలు సుధాకర్ గుంటి రవీందర్, తాటి రాములు జిల్లా నరహరి, గర్దాస్ మనోహర్ ,మేన గణేష్ ,పాపనీ రాజు, పారుపల్లి నరసింహ, మిరి యాల శేఖర్, రచ్చ దశరథ, గంజి ధనంజయ కూరపాటి నవీన్ పాల్గొన్నారు.



# ప్రతి పేదవారికి ఇంద్రమ్మ ఇల్లు అందజేయడమే ప్రభుత్వ ధ్యేయం

**ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇళ్లను కట్టిస్తున్నాం**

**సొంత జాగా ఉన్న ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుంది**

**నల్గొండ మండలం, అన్నారెడ్డి గూడెంకు చెందిన 75 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ**

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**నల్గొండ సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

పేదవారెవరు గుడిసెల్లో నివసించరాదన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని, అందుకే ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇళ్లను









కట్టిస్తున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. శనివారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని అశోక ఫంక్షన్ హాల్ లో నల్గొండ మండలం, అన్నారెడ్డి గూడెంకు చెందిన 75 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేశారు. గ్రామంలో ఇంకా మిగిలిపోయిన పేదవారికి కూడా ఇండ్లను ఇస్తామని మంత్రి తెలిపారు. అన్నారెడ్డి గూడెంకు 17 ఇందిరమ్మ ఇండ్లను సైతం మంజూరు చేశామని, సొంత జాగా ఉన్న ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నదని తెలిపారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో మండలంలో రెండు, మూడు గ్రామాలలో కూడా ఇండ్లు కట్టి ఇవ్వలేదని అన్నారు. తమ ప్రభుత్వం ప్రతి నియోజక వర్గంలో 3500 ఇండ్ల చొప్పున మూడేళ్లలో ఇండ్లు లేని పేద వారందరికీ ఇండ్లు కట్టిస్తామన్నారు. పేదవారు ఎవరు గుడిసెల్లో నివసించరాదన్నది రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం అని తెలిపారు. ప్రస్తుతం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పొందిన లబ్ధిదారులు ఆ ఇండ్లకు విద్యుత్తు, కలర్లు వేసుకోవాలని, దసరా లోపు గృహప్రవేశాలు చేయాలని, ఇందుకుగాను ప్రతి ఇంటికి తన వంతుగా 10000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తానని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు లేనివారికి రేషన్ కార్డులు ఇచ్చిందని, పదేళ్లలో గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, సన్న బియ్యం, ఉచిత విద్యుత్తు, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి అనేక ప్రతిష్టాత్మక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. తాను ఎస్ఎల్బీసీ నిర్మాణానికి 2000 కోట్ల రూపాయలను తీసుకు రాగా, గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వల్ల అది పూర్తి కాలేదని తెలిపారు. ఏ ఎం ఆర్ పి కాలువల లైనింగ్ చేయించడం జరుగుతున్నదని, నల్గొండ మండలంలో వందకోట్ల రూపాయలతో డబుల్ రోడ్ల నిర్మాణాలు చేపట్టామని వెల్లడించారు. రెవిన్యూ అధనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ ఐదు లక్షల నాలుగువేల రూపాయల వ్యయంతో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు పారదర్శకంగా కేటాయించినట్లు తెలిపారు. ఒక్కో ఇంటిపై 5, లక్షల 4000 రూపాయలతో పాటు అదనంగా లక్ష 25 వేల రూపాయలు ఖర్చు చేసి లబ్ధిదారులకు ఇండ్లను అప్పగించనున్నట్లు చెప్పారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్ మాట్లాడారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఆఫీజ్ ఖాన్, డిసిసిబి డైరెక్టర్ సంపత్ రెడ్డి ,ఇతర ప్రజాప్రతినిధులు, పంచాయతీరాజ్ ఈ ఈ తదితరులు హాజరయ్యారు.




# స్థానిక ఎన్నికల వార్డు సభ్యుల రిజర్వేషన్లు ఖరారు



**నాంపల్లి, సెప్టెంబర్,27(ప్రజా జ్యోతి)**

:మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో శనివారం మండల ఎంపీడీవో శర్మ ఆధ్వర్యంలో స్థానిక ఎన్నికల వార్డు సభ్యుల రిజర్వేషన్ల డ్రా ప్రాతిపదికన ఎంపిక చేశారు. మండలంలో 32 గ్రామ పంచాయతీల గ్రామ వార్డు సభ్యుల రిజర్వేషన్లను ఎంపీడీవో మీడియా సమక్షంలో వెల్లడించారు. రిజర్వేషన్లు ఖరారు కావడంతో పలు గ్రామాలలో వార్డు సభ్యులుగా తమ గ్రామాల్లో తమ వార్డుకు పోటీ చేయాలనుకునే వారికి అనుకున్న రిజర్వేషన్లు రాకపోవడంతో నిరాశ చెందినట్లు తెలుస్తుంది. మరి కొన్ని గ్రామాల్లో అనుకున్న రిజర్వేషన్లు రావడంతో పోటీ చేయడానికి సిద్ధమై ప్రణాళికలు పొందించుకుంటున్నట్లు తెలుస్తుంది. మరోపక్క శనివారం ప్రభుత్వం జడ్పిటిసి, ఎంపీపీ, సర్పంచి, ఎంపీటీసీల ఎన్నికలపై రిజర్వేషన్లు ఖరారు చేస్తున్నట్లు ప్రకటించింది. అనుకున్నదొక్కటి అయ్యింధోక్కటి అన్నట్లుగా శనివారం సాయంత్రం తెలంగాణ రాష్ట్ర హైకోర్టు స్థానిక ఎన్నికలపై కీలక వ్యాఖ్యలు చేసింది. రిజర్వేషన్ల అంశం రాష్ట్ర గవర్నర్ వద్ద పెండింగ్లో ఉన్నప్పుడు ప్రభుత్వం జీవో ఇవ్వడం సరికాదని కోర్టు పేర్కొంది. అవసరమైతే పది రోజులపాటు ఎన్నికల్ని వాయిదా వేయవచ్చని వ్యాఖ్యానించింది. ఈ అంశంలో కోర్టు జోక్యం చేసుకోవద్దనుకుంటే ప్రభుత్వ నిర్ణయం ఏంటో చెప్పాలని కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ అక్టోబర్ 8 కి వాయిదా వేసింది. కోర్టు తీర్పుతో ప్రభుత్వం ప్రకటించిన రిజర్వేషన్లు ఉంటాయా..? మళ్లీ మారుతాయ..అనే సందిగ్ధంలో పడ్డారు. రిజర్వేషన్ల విషయంలో ఏం జరుగుతుందో అక్టోబర్ 8కి తదుపరి కోర్టు తీర్పు వచ్చేవరకు వేచి చూడాల్సిందే అన్నట్లు తెలుస్తుంది..

# ఐ సి ఎం ఎ ఐ లో పట్ట అందుకున్న కట్ట చరణ్ తేజ

**చండూరు సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)**

నల్గొండ జిల్లా చండూరు మండలం కస్తాల గ్రామానికి చెందిన రైతు సేవ సహకార సంఘం డైరెక్టర్ కట్ట బిక్షం కుమారుడు ఐ సి ఎం ఎ ఐ లో పట్టా,షీల్డ్ తీసుకున్నాడు. చరణ్ నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి ఇతను గాంధీజీ, సన్ షైన్ పాఠశాలలో పదవ తరగతి వరకు చదివి, టీ ఎస్ ఆర్ జె సి సర్వేలు లొ ఇంటర్ లో చదివి సి ఎ/ఐ సి ఎం ఏ ఐ 2019 నుండి 2025 వరకు కష్టపడి చదివి పట్టా చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.



# అట్టహాసంగా ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలు

## తెలకంటి గూడెం కు అన్ని విధాలుగా అండగా ఉంటాం

## పట్టు వస్త్రాలు, మేళతాలలతో లబ్దిదారులతో గృహ ప్రవేశాలు చేయించిన రాష్ట్ర రోడ్లు ,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండ సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల గృహాలలో భాగంగా పేదలకు ఒక్కోటి 5 లక్షల రూపాయల



వ్యయంతో నల్గొండ జిల్లా, కనగల్ మండలం, తెలకంటి గూడెంలో నిర్మించిన ఇళ్లకు రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో శనివారం లబ్ధిదారులు



గృహప్రవేశం చేశారు. తెలకంటి గూడెంకు సుమారు 107 గృహాలు మంజూరు చేయడం జరిగింది. వీటిలో 10 గృహాల నిర్మాణం పూర్తికాగా, శనివారం రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో లబ్ది దారులు అట్టహాసంగా గృహప్రవేశాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ 22 ఏళ్ల కింద తాను శాసనసభ్యులుగా ఉన్న సమయంలో గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని, గత ప్రభుత్వం ఒక ఇల్లు కూడా ఇవ్వలేదని, రేషన్ కార్డు ఇవ్వలేదని తెలిపారు. ఒక్కొక్కరికి సుమారు 15 లక్షల రూపాయల విలువచేసే గృహాలను తాము మంజూరు చేయడం జరిగిందని, పేదవారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. తమ ప్రభుత్వం రేషన్ కార్డుతో పాటు, సన్నబియ్యం ఇస్తున్నామని, తెలకంటి గూడెంలో చౌక ధర దుకాణం లేనందున వారం, పది రోజుల్లో గ్రామంలో చౌక ధర దుకాణం ఏర్పాటు చేస్తామని, అంతేకాక చిన్న చిన్న గ్రామాలకు కూడా డీలర్షిప్ లు మంజూరు చేసినట్లు మంత్రి వెల్లడించారు. తెలకంటి గూడెం నుండి ధర్వేశిపురం కలిపే రహదారి వరకు తారు రోడ్డు ను 25 కోట్ల రూపాయలతో మంజూరు చేయడం జరిగిందని, వర్షాలు తగ్గిన తర్వాత నెల రోజుల్లో ఈ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తామన్నారు. నల్గొండ జిల్లా కు సాగు నీరు అందించే







ఎస్ఎల్బీసీ ని రెండేళ్లలో పనులను పూర్తి చేసి సాగునీరు అందిస్తామన్నారు. 450 కోట్ల రూపాయలతో హై లేవెల్ కాలువ సిమెంట్ లైనింగ్ పనులు చేయిస్తున్నామని చెప్పారు. నల్గొండ పట్టణంతో పాటు, చుట్టుపక్కల ఉన్న అన్ని మండలాల లో రహదారులను మంజూరు చేయడం జరిగిందని వెల్లడించారు. మహిళా సంక్షేమంలో భాగంగా ఇటీవలే మహిళలకు మెడికల్ కళాశాల వద్ద 5 కోట్ల రూపాయలతో పెట్రోల్ బంకు ఏర్పాటుకు శంకుస్థాపన చేసామని, 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మిస్తున్నామని, అంతేకాక నర్సింగ్ కళాశాల నిర్మిస్తున్నామని, తెలకంటి గూడెం కి 30 లక్షలతో సీసీ రోడ్డు మంజూరు చేసామని, ఎల్ఇడి లైట్లు మంజూరు చేశామని తెలిపారు. తెలకంటి గూడెం కి అత్యవసర నిధులు అవసరమైతే తన నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుండి నిధులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్, తహసిల్దార్ పద్మ, ఎంపీడీవో సుమలత, మాజీ సర్పంచ్ రాంబాబు, కనగల్ మాజీ ఎంపీపీ అనూప్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు మాట్లాడారు.



# సంస్థాన్ నారాయణపురం మండల ఎంపీపీ, జడ్పిటిసిలు జనరల్ కు కేటాయింపు..!

**సంస్థాన్ నారాయణపురం,**

సెప్టెంబర్ 27, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండల ఎంపీపీ, జడ్పిటిసి స్థానాలు జనరల్ కేటగిరీకి కేటాయించారు. అదేవిధంగా మండలంలోని 13 ఎంపీటీసీ స్థానాలలో ఆరు మహిళలకు, ఏడు స్థానాలు పురుషులకు కేటాయించారు. అందులో బీసీలకు 6, ఎస్సీలకు రెండు, ఎస్టీలకు మూడు, జనరల్ కు రెండు స్థానాలు కేటాయించారు. సంస్థాన్ నారాయణపురం ఒకటో ఎంపీటీసీ, పుట్టపాక ఎంపీటీసీ, వావిళ్ళపల్లి ఎంపీటీసీ స్థానాలు బీసీ మహిళలకు కేటాయించారు. సర్వేల్ రెండో ఎంపీటీసి, జనగాం ఎంపీటీసీ, చిల్లాపురం ఎంపీటీసీ స్థానాలు బీసీ జనరల్ కేటగిరీకి కేటాయించారు. సంస్థాన్ నారాయణపురం రెండో ఎంపీటీసీ స్థానం ఎస్టి మహిళకు కేటాయించగా, సర్వేలు ఒకటో ఎంపీటీసీ, గుడిమల్కాపురం ఎంపీటీసీలు ఎస్టీ పురుషులకు కేటాయించారు. గుజ్జా ఎంపీటీసీ ఎస్సీ మహిళకు కేటాయించగా కంకణాలగూడెం ఎంపీటీసీ స్థానం ఎస్సి పురుషులకు కేటాయించారు. పోర్లగడ్డ తండా ఎంపీటీసీ జనరల్ మహిళలకు కేటాయించగా పలగట్టు ఎంపిటిసి స్థానం జనరల్ కేటగిరీకి కేటాయించినట్లు అధికార వర్గాల ద్వారా తెలుస్తున్నది.

# శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి అవతారంలో అమ్మవారి దర్శనం





**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి)**

పట్టణ కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వర స్వామి దేవస్థానం ఆవరణములో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీదేవి శరన్నవరాత్రు ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శనివారం రోజున శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి అవతారంలో దుర్గా అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. భక్తులు భక్తి శ్రద్ధలతో పూజ కార్యక్రమలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.



# ఎంపీటీసీ, సర్పంచుల రిజర్వేషన్లు ఖరారు

**చౌటుప్పల్, సెప్టెంబర్ 27 ( ప్రజా జ్యోతి ) :**

చౌటుప్పల్ మండలంలోని 12 ఎంపీటీసీ స్థానాలకు, 26 సర్పంచ్ ల స్థానాలకు శనివారం రిజర్వేషన్ లను అధికారులు ఖరారు చేశారు. చౌటుప్పల్ డివిజన్ లోని చౌటుప్పల్, భూదాన్ పోచంపల్లి, సంస్థాన్ నారాయణపురం, వలిగొండ, రామన్నపేట మండలాలకు సంబంధించిన వివిధ పార్టీల నాయకులు, ఆశావాహుల సమక్షంలో చౌటుప్పల్ మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆర్డీవో వి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలాల వారీగా లాటరీ పద్ధతిలో బీసీలకు 42 శాతం, ఎస్సీ, ఎస్టీలకు 27 శాతం, మహిళలకు 50 శాతం కేటాయిస్తూ రిజర్వేషన్లను ఖరారు చేశారు. చౌటుప్పల్ మండలంలోని 12 ఎంపీటీసీ స్థానాలలో చిన్న కొండూరు ఎస్సీ మహిళ, దేవలమ్మ నాగారం ఎస్సీ జనరల్, ఆరెగూడెం బీసీ జనరల్, పంతంగి బీసీ జనరల్, దండుమల్కాపురం బీసీ జనరల్, పెద్ద కొండూరు బీసీ మహిళ, తూప్రాన్ పేట బీసీ మహిళ, కొయ్యలగూడెం జనరల్, నేలపట్ల జనరల్, పీపల్ పహాడ్ జనరల్, జై కేసారం జనరల్ మహిళ, స్వాములవారి లింగోటం జనరల్ మహిళ కు కేటాయించారు. చౌటుప్పల్ మండలంలోని 26 గ్రామపంచాయతీల సర్పంచ్ స్థానాలకు, వార్డ్ మెంబర్ల స్థానాలకు ఆర్డీవో శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో అధికారులు రిజర్వేషన్లను ఖరారు చేశారు.

# లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించమనడం రాజ్యాంగ విరుద్ధం దీనిని గిరిజన జాతి తీవ్రంగా వ్యతిరేకిస్తుంది



**మఠంపల్లి సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి**

కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులుగా ఉంటు లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలనే వైఖరి తీసుకున్న సోయం బాబురావు,ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావులను తెగల మధ్య ఘర్షణ సృష్టించే విధంగా వ్యాఖ్యలు చేస్తున్న వారిని కాంగ్రెస్ పార్టీ తక్షణమే సస్పెండ్ చేయాలి ఘర్షణపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన విడుదల చేయాలి అని మఠంపల్లి మండలంలో పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పొలిటికల్ జేఏసీ నాయకులు ఎస్టి రిజర్వేషన్ నుండి లంబాడాలను తొలగించ మనడం రాజ్యాంగం విరుద్ధం దీనిని లంబాడ జాతి తీవ్రంగా వ్యతిరేకిస్తుంది అని అన్నారు. ఈ సందర్భంగా పొలిటికల్ జేఏసీ నాయకులు గత 50 సంత్సరాల నుండి జాబితాలో ఉన్న లంబాడి గిరిజనులను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని సోయం బాబురావు,తెల్లం వెంకట్రావు లు డిమాండ్ చేయడం రాజ్యాంగ వ్యతిరేకమని గత పార్లమెంటు,అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బిజెపి పార్టీ పార్లమెంటు సభ్యుడిగా సోయం బాబురావు ద్వారా లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని డిమాండ్ చేయిస్తూ గిరిజన తెగల్లో ఘర్షణ సృష్టించి లబ్ధి పొందిందని అన్నారు. కొంతమంది బిజెపి పార్లమెంటు సభ్యులతో సంతకాలు చేయించి ప్రధాని నరేంద్ర మోడీకి మెమొరాండం సమర్పించారని గుర్తు చేశారు. బిజెపి సహకారంతో సోయం బాబురావు లంబాడీలకు వ్యతిరేకంగా ఢిల్లీలో పెద్ద సభ నిర్వహించి రెచ్చగొట్టే ప్రసంగాలు చేశారని అన్నారు. అదే సోయం బాబురావు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరి అదే వైఖరిని అనుసరిస్తూ భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుతో కలిసి లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని సుప్రీం కోర్టులో కేసు వేయడం, ఆ పేరుతో విద్వేష ప్రసంగాలు చేస్తూ గిరిజన తెగల్లో ఘర్షణ సృష్టిస్తున్నారని ఆరోపించారు. వీరు వ్యక్తిగతంగా చేస్తుండడం కాంగ్రెస్ పార్టీ విధానమా అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూక్యా పాండు నాయక్, ఎస్.బిక్షం నాయక్,చందర్ రావు నాయక్,యం.బాలు నాయక్,బి.రంగా నాయక్, బి. నాగేశ్వరావు నాయక్, డి.గోవిందు నాయక్,పండు నాయక్,వినోద్ నాయక్, కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

# జెడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచ్ ల రిజర్వేషన్లు ఖరారు

**వలిగొండ సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

: ప్రస్తుతం జరుగనున్న పంచాయతీ, స్థానిక సంస్థల ఎన్నికలక రిజర్వేషన్లు శనివారం అధికారులు ఖరారు చేశారు. జెడ్పిటిసి బిసి జనరల్, ఎంపిపి జనరల్ మహిళా, 17 ఎంపీటీసీలకు వలిగొండ 1వ జనరల్ మహిళా, వలిగొండ 2 వ జనరల్, వలిగొండ 3 వ బిసి జనరల్, నాతాళ్లగూడెం జనరల్, గోకారం జనరల్ మహిళా, గోల్నేపెల్లి బిసి జనరల్, సంగె%శీ% ఎస్సీ జనరల్, ప్రొద్దటూరు బిసి మహిళా, పహిల్వాన్ పురం జనరల్, రెడ్లరేపాక బిసి మహిళా, పులిగిల్ల జనరల్ మహిళా,ఎం తుర్కపెల్లి బిసి మహిళా, వెల్వర్తి బిసి జనరల్, చిత్తాపురం ఎస్సీ జనరల్, ఆరూర్ జనరల్, వేములకొండ ఎస్సీ మహిళా, దుప్పెల్లి బీసీ జనరల్ గా సర్పంచులు 37 గ్రామాలకు గాను అక్కంపేళ్ళి జనరల్, ఆరూర్ ఎస్సీ జనరల్, చిత్తాపురం ఎస్సీ మహిళా, దాసిరెడ్డిగూడెం ఎస్సీ జనరల్, దుప్పెల్లి జనరల్, ఏదుళ్లగూడెం బిసి జనరల్, గోకారం జనరల్, గోల్నేపెల్లి బిసి మహిళా, గోపరాజుపేళ్ళి ఎస్సీ జనరల్, గురునాడపెల్లి బిసి జనరల్, జాలుకాల్వ బిసి మహిళా, జంగారెడ్డిపల్లి జనరల్, కాంచీనపెల్లి జనరల్, కూర్చిపెల్లి బిసి జనరల్, లింగరాజుపేళ్ళి జనరల్, లోతుకుంట జనరల్, ఎం తుర్కపెల్లి బిసి జనరల్, మాందాపురం బిసి మహిళా, మొగిలిపాక బిసి జనరల్, ముద్దాపురం జనరల్ మహిళా, నాగారం బిసి జనరల్, నరసాయగూడెం జనరల్ మహిళా, నరసాపురం బిసి మహిళా, నాతాళ్లగూడెం జనరల్ మహిళా, నెమిలకాల్వ ఎస్సీ మహిళా, పహిల్వాన్ పురం బిసి మహిళా, ప్రొద్దటూరు ఎస్సీ జనరల్, పులిగిల్ల ఎస్సీ మహిళా, అధికారులు తెలిపారు.

# నియోజకవర్గ వ్యాప్తంగా మండలాల ఎంపిపిలు ,జెడ్పీటీసీలు రిజర్వేషన్లు ఖరారు

నిడమానూరు,సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికలల్లో నాగార్జునసాగర్ నియోజకవర్గ వ్యాప్తంగా మండలాలవారిగా రిజర్వేషన్ ఖరారైయ్యాయి. ఈ సందర్భంగా అనుముల మండలంఎంపిపి, జెడ్పీటిసి (బిసి–మహిళ),నిడమనూరు ఎంపిపి,జెడ్పీటిసి మండలం (ఎస్సీ–జనరల్),త్రిపురారం మండలం ఎంపిపి,జెడ్పీటీసీలు(బిసి–జనరల్),తిరుమలగిరి (సాగర్) మండల ఎంపిపి (జనరల్ ), జెడ్పీటిసి (జనరల్–మహిళా),పెద్దవూర మండలం(ఎస్టీ–జనరల్) జెడ్పీటీసీ (ఎస్టీ –మహిళ),గుర్రంపోడు మండలం ఎంపిపి (బిసి –మహిళ), జెడ్పీటీసీ(బిసి–జనరల్) లు రిజర్వేషన్ ఖరారు చేసినట్లు ఆయా మండలాల ఎంపిడిఓలు తెలిపారు.




# మదర్ డైరీ ఎన్నికల్లో విజయం సాధించిన బి ఆర్ ఎస్ నేతలు



**భువనగిరి,సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి)**

మదర్ డైరీ ఎన్నికల్లో బి ఆర్ ఎస్,పార్టీ నుండి డైరెక్టర్ లుగా ఘన విజయం సాధించిన సందర్భంగా భువనగిరి పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు,కిరణ్ కుమార్ మరియు నాయకులు హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే గ్రామ పంచాయతి ఎన్నికల్లో కూడా,మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ బలపర్చిన అభ్యర్థులు గెలుస్తారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు జూట మాటలు చెప్పి సాధ్యం కాని అడ్డగోలు హామీలు ఇచ్చి నట్టేట ముంచిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని. దీనికి మదర్ డైరీ ఎన్నికలే సాక్ష్యమని అన్నారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపాలిటీ చైర్మన్ ఎనబ ోయిన ఆంజనేయులు పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి,మైనారిటీ నాయకులు ఎండీ ముజీబ్ హర్షం వ్యక్తం చేసారు.

# రాజరాజేశ్వరి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు

**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)**



దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా స్థానిక నాగార్జునసాగర్ పైలన్ కాలనీ శ్రీ కన్యక పరమేశ్వరి ఆలయంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు నిర్వహించారు,శనివారం ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పలపాటి దత్తు ఆధ్వర్యంలో రాజరాజేశ్వరి అవతారంలో అమ్మవారిని అలంకరించారుఈనేపథ్యంలో పట్టణప్ర జలకు అమ్మవారు రాజరాజేశ్వరి అవతారంలో దర్శన మి చ్చారు,ఈ ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు రోజుకు ఒక అవతారంలో అమ్మవారిని అలంకరిస్తున్నారు,ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో పండగ వాతావరణం నెలకొంది, రాజరాజేశ్వరి అవతారంలో ఉన్న అమ్మవారిని ప్రజలు అధిక సంఖ్యలో దర్శించుకుని అమ్మవారి ఆశీస్సులను పొందుతున్నారు, ఈ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కన్యకా పరమేశ్వరి దేవాలయ ంలో విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. ఈ వేడుకల్లోస్థానిక భక్తులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి అక్రమంగా యూరియా తరలింపు...

హాలియా,సెప్టెంబర్27 (ప్రజా జ్యోతి) యూరియా దొరకక నానా ఇబ్బందులు పడుతూ రోడ్లపైన ధర్నాలు చేస్తూ రైతన్న ఇబ్బందులు పడుతుంటే ఈ పరిస్థితులను ఆసరాగా చేసుకుని అదునుగా భావించిన కొందరు దళారులు దందాను నడుపుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. శుక్రవారం రాత్రి హాలియా పట్టణంలోని ప్రియాంక ఫర్టిలైజర్స్ షాప్ కి యూరియా లోడ్ వచ్చింది. అట్టి సమాచారాన్ని వ్యవసాయ శాఖకు తెలియజేసి విక్రయించాలి కానీ సంబంధిత షాపు




యజమాని అనుమతి లేకుండా రాత్రికి రాత్రే విక్రయించారు. ఈ విషయం శనివారం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో వ్యవసాయ శాఖ అధికారులు స్థానిక పోలీస్ సిబ్బంది సంబంధిత దుకాణాన్ని తనిఖీ చేశారు. తనఖీ లో 47 బస్తాల యూరియా గుర్తించారు. దుకాణంలో ఉన్న స్టాక్ ను సీజ్ చేసి ఫర్టిలైజర్స్ యజమానికి ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘన కింద షోకాజ్ నోటీసు ఇచ్చి దుకాణం సీజ్ చేశారు. ఫర్టిలైజర్స్ యజమానులు యూరియా అమ్మకాలు రాత్రివేళ విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ అధికారి హెచ్చరించారు.

# రఘునాధ పాలెం దేవీ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా లక్కీడ్రా



మఠంపల్లి సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి

మఠంపల్లి మండల కేంద్రంలోని రఘునాధపాలెం గ్రామంలో దసరా సందర్భంగా అబ్బురపరుస్తోన్న ప్రత్యేకంగా అమ్మవారి లక్కీ డ్రా కూపన్లు, అమ్మవారు టోకెన్ ధర ?100 కమిటీ సభ్యులు నిర్ణయించారు.కావలసిన భక్తులు కూపన్లు అమ్మవారి లక్కీ ఛాన్స్ డ్రాలో పాల్గొనాలని కమిటీ సభ్యులకు కోరుతున్నారు.సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ జగన్మాత మహిషాసురుడనే రాక్షసునితో తొమ్మిది రాత్రులు భీకరంగా యుద్ధం చేసి ఆ రాక్షసుడిని వధించి విజయం సాధించింది.ఈ సందర్భంగా 10 వరోజు ప్రజలంతా సంతోషంగా దసరా పండుగ జరుపుకుంటున్నారు.అందుకే ఈ పండుగను ఈ విజయదశమి అని అంటారు. అమ్మ వారిని తొమ్మిది రోజులు ఒక్కొక్క అవతారంతో అలంకరణ చేసి పూజిస్తారు. అందుకే దేవి నవరాత్రులు అని అంటారు.తాను వేసిన ఈ చిత్రంలో అమ్మవారిని తొమ్మిది రూపాలతో చూపించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రద్దుల సుధాకర్ రెడ్డి,అల్లం సైదయ్య,ఎనుముల వెంకట్రెడ్డి,తోట వెంకటనారాయణ,బొంగ వెంకటేష్,మల్లికంటి వెంకటేష్,తోట కోటేశ్వరరావు,పసుపులేటి వెంకటేశ్వర్లు,నాగరాజు,శి వారెడ్డి,ప్రతా పరెడ్డి,ామిరెడ్డి,అంతయ్య యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# దాశరధి రామకృష్ణ ఆశయ సాధన కోసం అందరూ అంకితం కావాలి

మఠంపల్లి సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి

మఠంపల్లి మండల సిపిఐ నాయకుడు దాశరధి రామకృష్ణ ఆశయ సాధన కొరకు అందరూ అంకితం కావాలని సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు.శనివారం నాడు మఠంపల్లి మండల కేంద్రంలో దివంగత సిపిఐ నాయకుడు రామకృష్ణ భౌతిక కాయం పై ఎర్రజెండా ఉంచి పార్థివ దేహం పై పూలమాల వేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ మఠంపల్లి మండలంలో జరిగిన అనేక కార్మిక ఉద్యమాలలో రైతాంగ వ్యవసాయ కార్మిక ఉద్యమాలలో రామకృష్ణ తన వంతు పాత్రను సమర్ధవంతంగా పోషించి అందరికీ ఆదర్శంగా నిలిచారని,కడు పేదరికంలో జీవించినప్పటికీ ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నమ్మిన సిద్ధాంతం కొరకు ఎర్ర జెండా భుజాన వేసుకొని చివరి శ్వాస వరకు అలాగే కొనసాగాడని ఇది ఆయన ఆదర్శానికి ఒక మచ్చు తునక అని ఆయన అన్నారు.కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్,గుండు వెంకటేశ్వర్లు,దేవరం మల్లీశ్వరి, మఠంపల్లి మండల సిపిఐ కార్యదర్శి అమరారపు పున్నయ్య,ఎస్.కె చాంద్,ఎస్ కే జలాలుద్దీన్ ఎస్కే చిన్న జాన్ కంటు మట్టయ్య అమరారపు రామయ్య వెంకటేశ్వర్లు సాంబ పాల్గొన్నారు.



# 42 శాతం బీసీ రిజర్వేషన్ ఇచ్చి మాట నిలుపుకున్న సి ఎం - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

## నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తాం పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు న్యాయం జరుగుతుంది



మిర్యాలగూడ, సెప్టెంబర్ 27,( ప్రజాజ్యోతి ):

అభివృద్ధి ధ్యేయంగా దూసుకుపోతున్న ప్రజా ప్రభుత్వంలో 42శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేసి మాట నిలుపుకున్న వ్యక్తి మన సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్). శనివారం ఎస్ వి గార్డెన్ లో ఏర్పాటు చేసిన లబ్ధిదారులకు సంక్షేమ పథకాల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఇప్పటికే రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సామాజిక సమన్యాయం పాటిస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ లు అమలు చేస్తున్నాడని అన్నారు. నియోజకవర్గంలో పేదలకు అండగా తాను ఉంటానని, ముఖ్యంగా మహిళలకు ఏ కష్టం వచ్చినా ఇంటికి పెద్ద అన్న లా ఆదుకుంటానని అన్నారు. తాను ప్రజాసేవతో గుర్తింపు పొంది రాజకీయాల్లోకి వచ్చానని, రాజకీయమంటే తన దృష్టిలో సేవ అని అన్నారు. ఈ రెండేళ్ల కాలంలో 40 సంవత్సరాలకు సరిపోను రాజకీయం అనేకమంది నేర్పించారని అన్నారు. తాను రాజకీయాల్లో నిజాయితీగా పని చేస్తానని, కొందరిలా వెన్నుపోటు రాజకీయాలు తన వద్ద లేవన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన లాభం జరుగుతుందని, రికమండేషన్లకు తావు లేదన్నారు. బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో గతంలో చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమాలన్నీ పునః ప్రారంభిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, గంధం రామకృష్ణ, క్రికెటర్ జానీ, గిరి, జావీద్, మండల పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# గ్రామాల్లో అభివృద్ధి పనులను అడ్డుకోవద్దు

## పులిచెర్ల గ్రామంలో కరెంటు పనులు జరిగే విధంగా చూడాలి.....

నల్గొండ సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి):

నల్లగొండ జిల్లా పీఏపల్లి మండలం పులిచెర్ల గ్రామం యువత ఆవేదనపడుతూన్నారు. మా గ్రామంలో కొంతమంది పెద్దలు మా ఊరికి కరెంటు రాకుండా అడ్డుపడుతున్నారని అన్నారు దీనిని ప్రతి ఒక్కరు మన గ్రామంలోకి ఆస్వాదించి ఏ ఇబ్బందులు కలగకుండా కరెంటు పనులు జరిగే విధంగా చూసుకోవాలని యువత గ్రామంలో పెద్దమనుషులను కోరారు ఈ సందర్భంగా మాట్లాడుతూ..ఎన్నో విధాలుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మన గ్రామంలో మన గ్రామంలో అన్ని విధాలుగా అన్ని విధాలుగా అభివృద్ధి చేసే దిశలో అభివృద్ధి చేసే దిశలో వెళుతున్న క్రమలనుఎన్నో విధాలుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మన గ్రామంలో మన గ్రామంలో అన్ని విధాలుగా అన్ని విధాలుగా అభివృద్ధి చేసే దిశలో అభివృద్ధి చేసే దిశలో వెళుతున్న నేపథ్యంలో ప్రభుత్వం సూచనల మేరకు, ఏ యొక్క కాంట్రాక్టు వర్క్ అయిన నమూనా రూపంలో ప్రతి వర్క్ ని బట్టి మన ఉమ్మడి జిల్లాలో, అనేక రకాలుగా ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఉదాహరణకు రోడ్ల వెడల్పు, వాటర్ ట్యాంకులు మిషన్ భగీరథ వాటర్ మరియు సిసి రోడ్ల నిర్మాణాలు కరెంటు ఉత్పత్తి కొరకు రోజు జిల్లాలో అనేక గ్రామాలలోనూ, అభివృద్ధి చేసుకునే కోణంలో ప్రభుత్వం పని చేస్తుంది. అయినా కూడా దాంతో మన గ్రామాలు మన గ్రామాలు మనమే అభివృద్ధి దిశగా కాకుండా వేరే ఆలోచనలో చేసుకుని, మన గ్రామాన్ని అభివృద్ధి చేసుకోకుండా, ప్రతిరోజు మనకు వచ్చే పనులను అర్థం చేసుకుని... మన గ్రామం బాగుండాలని జిల్లాలో అనేక మంది కాంట్రాక్టర్లుగా, ఎమ్మెల్యేలు ఎంపీలు గ్రామ సర్పంచులతో సహా, ఆఖరికి పనులు చేసే ప్రతి ఒక్క కాంట్రాక్టర్లు అయినా, ఎవరి స్వార్థం ఉండదు. ఏ అభివృద్ధి పనైనా గ్రామాభివృద్ధి కోసమే పనిచేస్తుంది. ప్రతి గ్రామం బాగుండాలని ఉద్దేశమే తప్ప మరివేరే ఉద్దేశం ఏమీ లేదు. ఎవరైనా ప్రభుత్వ పనులు గ్రామానికి రాకుంటే కానీ మనం బాధపడాలి కానీ, మనకు మన గ్రామాలకు ఎన్నో విధాలుగా పనిచేస్తున్న ప్రభుత్వ పనులు ఆపి, మనం మన గ్రామాభివృద్ధిని దూరం చేసుకోకూడదు. అలా ఒక్కసారి మనం ఆ పనిని ఆపితే, మళ్ళీ ఏ అభివృద్ధి పనులు చేసుకోలేము. ఈ విషయాన్ని మనం మన గ్రామ ప్రజలందరూ కలిసి అన్ని విధాలుగా ఆలోచించి, కరెంటు పనులు ఉపయోగపడేలా దాన్ని ఆస్వాదిద్దామని ఎవరో చెప్పినా మాటలు విని, కరెంటు పనులను దూరం చేసుకోవద్దు. ఆ పనిని మన గ్రామంలోనైనా, నియోజకవర్గంలోనైనా అందరూ దీన్ని స్వాగతించాలి. దయచేసి ప్రభుత్వ పనులకు ఆటంకం కలిగే ప్రయత్నం మాత్రం చేయకూడదు. మన గ్రామ అభివృద్ధిని, మనమే దూరం చేసుకున్నట్లు అవుతుంది. అందరూ ఈ విషయాన్ని గ్రామస్తులందరూ ఆలోచించాలని కోరారు.

# పాలకీడు మండల గ్రామ సర్పంచ్ రిజర్వేషన్ ప్రక్రియలు అవకతవకలు

పాలకవీడు, సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి):

17శాతం ఎస్సీలకు ఉండాల్సిన దానికి నాలుగు ఎస్సీ రిజర్వుడ్ అయ్యాయని వారికి 19 శాతం అమలు అయిందని బీసీలకు 42 శాతం ఉండాల్సిన వారికి 8 రిజర్వుడు స్థానాలు రావడం ఏంటని ఎస్టీలకు ఆరు రిజర్వ్ అయ్యాయని వారికి 10% ఉండాలని కానీ 19 శాతం వచ్చిందని అదేవిధంగా 31 శాతం జనరల్ స్థానాలు రావాలి వారికి కేవలం రెండే జనరల్ స్థానాలు రావడం పట్ల అందరూ పూర్తిగా గిరిజనులు ఉన్న బెట్ట తండా కేటాయించా రని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ తప్పుబట్టారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు సమీక్ష చేయాలని ఏ పద్ధతిన రిజర్వేషన్ ప్రక్రియ కొనసాగించారు పై అధికారులు ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. రిజర్వేషన్ ప్రక్రియలో అవకతవకలు జరిగినట్టు ప్రజల్లో అనుమానాలు ఉన్నాయని వాటిని అధికారులు సమీక్షించి చట్ట ప్రకారం రిజర్వేషన్ల వాటాల ప్రకారం సర్పంచ్ రిజర్వేషన్ లను కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.



# సంస్కృతి,సంప్రదాయాలకు కాంగ్రెస్ పెద్దపీట

## మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి

### మంత్రి క్యాంపు కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

### బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న మహిళలకు చీరలు అందజేసిన మంత్రి కోమటిరెడ్డి

**నల్గొండ సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సాంస్కృతి, సాంప్రదాయాలకు పెద్దపీట వేస్తుందని మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగాని కవిత అన్నారు. మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం నల్గొండ పట్టణంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయం (ఇందిరా భవన్) లో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. బతుకమ్మ పండుగలతో విష సంస్కృతి కొత్త పుంతలు తొక్కుతూనే ఆవేదన వ్యక్తం చేశారు. డిజె సౌండ్ తో దాండియా ఆటపాటలతో బతుకమ్మ పండుగ సంస్కృతిని విచ్ఛిన్నం చేస్తున్నారని అన్నారు. మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ ముందుకు పోతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయడంతో పాటు, మహిళా సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తుందని స్పష్టం చేశారు.

రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగే బతకమ్మ సంబరాలలో మహిళలంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న మహిళలకు మంత్రి





కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈ సందర్భంగా చీరలను అందజేశారు. ఈ సందర్భంగా బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దుబ్బ రూపా, గాజుల సుకన్య, కందిమల్ల నాగమణి రెడ్డి, ఎస్కే జాను, ఎగ్గడి సుజాత, పట్టణ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య, చింతపల్లి సదాలక్ష్మి, బొట్టుపల్లి జానకి, పబ్బుత్ రెడ్డి జయమ్మ, పెరిక లక్ష్మీబాయి, నవనీత, సుజాత, సూ రెడ్డి సరస్వతి, రుద్రమ్మ రుద్రమ్మ రామ తులసి, రామ తులసి, నిర్మల, హైమావతి, మీరా, మహాలక్ష్మి, త్రిపురారం పద్మ, పింకీ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా అమ్మవారు







## ఆరో రోజుకు చేరిన ఉత్సవాలు

**చిట్యాల సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

చిట్యాల పట్టణంలోని కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. శనివారం ఆరవ రోజు అమ్మవారు శ్రీ లలిత త్రిపుర సుందరి దేవిగా పసుపు రంగు వస్త్రంలో భక్తులకు దర్శనమిచ్చారు. బెల్లం పొంగలిని నైవేద్యంగా సమర్పించారు. ఉత్సవాల నిర్వహణకు చిట్యాల మండలం నేరడ గ్రామానికి చెందిన దుబ్బాక అమరేందర్ రెడ్డి విరాళాన్ని అందజేశారు. శనివారం అమ్మవారిని దర్శించుకునేందుకు విచ్చేసిన ఆయనకు ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, డైరెక్టర్లు... గంజి వెంకటేశం, బుద్ధ విమల కృష్ణమూర్తి, రుద్రారపు లింగస్వామి, జిట్ట సాయిలు, వనమా నిఖిల్ కుమార్, అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ స్వాగతం పలికారు. ఆలయంలో పూజలు చేసిన అనంతరం ఆశీర్వచనం అందజేశారు. అలాగే హెచ్.పీ గ్యాస్ డీలర్ గోవర్ధన్, నరేంద్ర ఎలక్ట్రికల్స్ అధినేత వలకీర్తి రమేష్, నరేష్ దంపతులను ఆలయ కమిటీ సత్కరించింది. మహిళలు హాజరై కుంకుమార్చనలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఎద్దులపురి కృష్ణ, నాయకులు బొబ్బల రామ్ రెడ్డి, ఏర్పుల పరమేష్, సహా అర్చకులు దుర్గేష్ శర్మ, గోవింద్ శర్మ, శుభం, సూరజ్, సేవకులు రేగొండ వేణుమాధవ్, రుద్రారపు జ్యోతి, కుమ్మరి దేవి, తడక కృష్ణ, భక్తులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఉత్సవాలు

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




సూర్యాపేట కలెక్టరేట్,సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ లో శనివారం నిర్వహించిన 110 వ కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ మహాత్మా గాంధీని స్ఫూర్తి గా తీసుకొని ఆనాడు పరిస్థితులు చాలా కఠినంగా ఉన్నాయని వాటి నుంచి ప్రజలను బయటకు తీసుకొచ్చేందుకు, ప్రజలకు హక్కులు కల్పించేందుకు న్యాయవాదిగా,ప్రజాప్రతినిధిగా, మంత్రిగా ప్రజల సంక్షేమం, ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎంతగానో పోరాడినారని కొనియాడారు.మహనీయుల చరిత్రలు కొత్తతరానికి తెలియజేయాలనీ,మనమందరం కలిసి వారి ఆశయాలు కొనసాగించేందుకు కృషి చేయాలని సూచించారు.అదనపు కలెక్టర్ కే సీతారామారావు మాట్లాడుతూ కొండ లక్ష్మణ్ బాపూజీ మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడుస్తూ,సహకార సంఘాల కోసం మొట్టమొదటగా బీజం వేశారని,తెలంగాణ తొలి మలి దశ ఉద్యమ చరిత్రలో వారి పేరు సువర్ణ అక్షరాలతో లిఖించబడుతుందని, తెలంగాణ రాష్ట్రం కోసం వారు మంత్రి పదవిని త్యాగం చేశారని అలాంటి మహనీయులను జయంతిలను ఘనంగా నిర్వహించడంతోపాటు వారిని స్ఫూర్తిగా తీసుకొని, ఆశయాలను నెరవేర్చాలని ఈ సందర్భంగా అన్నారు.అనంతరం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఉష శ్రీ,రూప,స్వస్తిక్ లకు ఉపకారవేతనమును కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ అధికారి నరసింహారావు,మాజీ మున్సిపల్ కమిషన్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ,బీసీ సంఘం నాయకులు చల్లమల్ల నరసింహా, రామ ప్రభు,శారదా దేవి,పద్మశాలి నాయకులు అప్పం శ్రీనివాస్,పెండెం కృష్ణ,బంటు కృష్ణ,బయ్య మల్లికార్జున యాదవ్, వెంకటేశ్వర్లు, నగేష్,సైదులు, తల్లమల హుస్సేన్,యుగంధర్, లక్ష్మణ్, లింగయ్య,టీఎన్జీవో సెక్రటరీ దున్న శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



# మంచికంటి వెంకటరెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి ..

మాజీ సర్పంచ్ అట్టూరి నాగేందర్ రెడ్డి...

నడిగూడెం, సెప్టెంబర్ 27, ప్రజా జ్యోతి:

మండలం లోని నారాయణపురం (కొడిపుంజులగూడెం) గ్రామంలో మంచికంటి వెంకట్రెడ్డి, దేవర%శీ% జయమ్మలపై ప్రభుత్వ భూమి ఆక్రమణ ఆరోపణలు %-% మాజీ సర్పంచ్ అట్టూరి నాగేందర్ రెడ్డి ఫిర్యాదు చేసారుమాజీ సర్పంచ్‌పై జరిగిన వివాదంతో గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది సెప్టెంబర్ 25న సాయంత్రం గ్రామంలో జరుగుతున్న సీసీ రోడ్ సర్వే సమయంలో ఏ ఈ పిలవడంతో మాజీ సర్పంచ్ అట్టూరి నాగేందర్ రెడ్డి (56) అక్కడికి వెళ్లారు. ఈ క్రమంలో మంచికంటి వెంకట్రెడ్డి (49) వచ్చి నాగేందర్ రెడ్డిని దూషించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సమయంలో నాగేందర్ రెడ్డి భార్య అట్టూరి పుష్ప కూడా అసభ్య పదజాలంతో దూషించినట్లు, అలాగే దేవర%శీ% జయమ్మ కూడా అవమానకర పదజాలంతో దూషించి గొడవకు కారణమైనట్లు ఆరోపణలు ఉన్నాయి. ఘర్షణ తీవ్రరూపం దాల్చడంతో మాజీ సర్పంచ్ అనుచరులు అక్కడికి చేరుకున్నారు. వెంటనే వెంకట్రెడ్డి తన ఇంట్లోకి వెళ్లి తలుపులు వేసుకుని దాక్కున్నాడు. అనంతరం గ్రామస్తులు జోక్యం చేసుకుని గొడవను ఆపారు. మాజీ సర్పంచ్ అట్టూరి నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ %-% "మంచికంటి వెంకట్రెడ్డి ప్రభుత్వ భూమిని ఆక్రమించి రాళ్లతో కాంపౌండ్ కట్టేశాడు. ఈ విషయాన్ని ప్రశ్నించగానే నన్ను, నా భార్యను దూషించాడు. దేవర%శీ% జయమ్మ కూడా దూషణలకు పాల్పడింది" అని ఆరోపించారు. ఈ ఘటనపై నడిగూడెం పోలీసులు 110/2025 కింద బి ఎన్ ఎస్ సెక్షన్లు 115(2), 79, 351(2) ప్రకారం మంచికంటి వెంకట్రెడ్డి, దేవరాం జయమ్మలపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నడిగూడెం ఎస్ ఐ మాట్లాడుతూ %-% "మాజీ సర్పంచ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశాం. దర్యాప్తు కొనసాగుతోంది. గ్రామంలో శాంతిభద్రతలు తీసుకున్నాం" అని తెలిపారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

నాగార్జునసాగర్ సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు నందికొండ మున్సిపాలిటీలో మున్సిపల్ అధికారులు ఘనంగా నిర్వహించారు, శనివారం లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీలో మున్సిపల్ అధికారులు లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలను కొనియాడారు. లక్ష్మణ బాపూజీ బాటలో నేటి యువతరం నడవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు అర్చన, మల్లేష్, మహేష్, సైదారావు, మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ఇంటింటికీ బాకీ కార్డు పంపిస్తాం.. మాజీ మంత్రి కేటీఆర్

## తెలంగాణ భవన్ లో కాంగ్రెస్ బాకీ కార్డు విడుదల

## రాష్ట్రంలో ప్రతీ వర్గానికీ ప్రభుత్వం బాకీపడిందన్న కేటీఆర్

## ఎన్నికల ముందు రజనీకాంత్ లా.. ఎన్నికలయ్యాక గజనీకాంత్ లా మారిపోయాడు: హరీశ్ రావు

హైదరాబాద్,

తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడిందని, ఏ వర్గానికి ఎంతెంత బాకీ పడిందనే వివరాలను చాటిచెప్పేందుకే బాకీ కార్డును తీసుకొచ్చామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం పార్టీ ప్రధాన కార్యాలయం తెలంగాణ భవన్ లో కాంగ్రెస్ బాకీ కార్డును విడుదల చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నిలదీసి తమ బాకీని వసూలు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్డును తెలంగాణలోని ఇంటింటికీ చేరుస్తామని చెప్పారు. తమపై కేసులు నమోదు చేసినా సరే వెనుకాడబోమని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రజలందరికీ గుర్తుచేస్తామని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీ, శ్రీనివాస్ గౌడ్, స్వామి గౌడ్, పద్మారావు గౌడ్, మధుసూదనాచారి, జగదీశ్ రెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, లక్ష్మారెడ్డి, ఎంపీ వద్దిరాజు రవిచంద్రతో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

### రేవంత్ రెడ్డి కటింగ్ మాస్టర్: హరీశ్

రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు రజనీకాంత్ లా.. అధికారంలోకి వచ్చాక గజనీకాంత్ లాగా మారిపోయాడని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. ఆయన చీఫ్ మినిస్టర్ రేవంత్ రెడ్డి కాదు, కటింగ్ మాస్టర్ రేవంత్ రెడ్డి అని మండిపడ్డారు. గత ప్రభుత్వం ప్రారంభించిన ప్రాజెక్టులకు రిబ్బన్ కటింగ్ లు చేసి ప్రారంభోత్సవాలు చేస్తున్నాడని, అదే సమయంలో గత ప్రభుత్వం తీసుకొచ్చిన పలు మంచి పథకాలను కట్ చేశాడని హరీశ్ రావు ఆరోపించారు.

### బాకీ కార్డులో ఏమున్నాయంటే..

మహిళలకు రూ.2500 హామీ కింద ఒక్కొక్కరికి రూ.55 వేలు, వృద్ధులకు పెన్షన్ నెలకు రూ.4 వేల హామీ కింద ఒక్కొక్కరికి రూ.44 వేలు, వికలాంగులకు పెన్షన్ రూ.6 వేల హామీ కింద ఒక్కొక్కరికి రూ.44 వేలు, షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి కింద ఆడబిడ్డల పెళ్లిళ్లకు తులం బంగారం, నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు, విద్యార్థినులకు స్కూటీ, విద్యా భరోసా కార్డ్ కింద విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5 లక్షలు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడినట్లు బీఆర్ఎస్ నేతల ఈ బాకీ కార్డులో ఆరోపించారు.

# ముందే హెచ్చరించినా పట్టించుకోలేదు..

## ప్రభుత్వ వైఫల్యం వల్లే ఈ దుస్థితి: హరీశ్‌రావు

## హైదరాబాద్ వరదలపై సర్కార్‌పై హరీశ్‌రావు ఫైర్

## ప్రభుత్వానిది నేరపూరిత నిర్లక్ష్యమని తీవ్ర విమర్శ

వాతావరణ శాఖ హెచ్చరికలను పట్టించుకోలేదని ఆరోపణ

ఎంజీబీఎస్‌లో చిక్కుకున్న ప్రయాణికులను ఆదుకోవాలని డిమాండ్

మూసీ పరిసర ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచన

బురద రాజకీయాలు పక్కనపెట్టి సహాయ చర్యలు చేపట్టాలన్న హరీశ్

హైదరాబాద్,

భారీ వర్షాలతో హైదరాబాద్ నగరం జల దిగ్బంధంలో చిక్కుకోవడానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇది ప్రభుత్వ వైఫల్యం కాదని, నేరపూరిత నిర్లక్ష్యమని ఆయన ఘాటుగా విమ ర్శించారు. వాతావరణ శాఖ ముందుగానే తీవ్ర వర్షాలు కురు స్తాయని హెచ్చరించినా, కాంగ్రెస్ ప్రభుత్వం ఏమాత్రం అప్రమత్తంగా వ్యవహరించలేదని ఆయన మండిపడ్డారు. వరద తీవ్రతను అంచనా వేయడంలో, ప్రణాళికలు రచించడంలో, ప్రభుత్వ శాఖల మధ్య సమ న్వయం సాధించడంలో సర్కారు పూర్తిగా విఫలమైందని హరీశ్‌రావు ఆరోపించారు. ప్రభుత్వ యంత్రాంగం ఎలాంటి ముందస్తు చర్యలు చేపట్టకపోవడం దుర్మార్గమని అన్నారు. ప్రభుత్వ ముందుచూపు లోపం వల్లే పండుగ వేళ ఊళ్లకు వెళ్లే ప్రయాణికులు ఎంజీబీఎస్ బస్టాండులో వరద నీటిలో చిక్కుకుని రాత్రంతా భయంతో గడపాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ నది ప్రమాదకర స్థాయిలో ప్రవహి స్తుండటంతో పరీవాహక ప్రాంతాల ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతుకుతున్నారని హరీశ్‌రావు తెలిపారు. ఇలాంటి క్లిష్ట సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన బురద రాజకీయాలను కాసేపు పక్కనపెట్టి, సహాయక చర్యలపై దృష్టి పెట్టాలని సూచించారు. వరదల్లో చిక్కుకున్న ప్రయాణికులను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేశారు. మూసీ పరిసర ప్రాంతాల్లో ముంపునకు గురయ్యే ప్రజలను గుర్తించి, వారికి ఎప్పటికప్పుడు సమా చారం అందిస్తూ సురక్షిత ప్రాంతాలకు తరలించి భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. హైదరాబాద్ ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని హరీశ్‌రావు విజ్ఞప్తి చేశారు.

# నీట మునిగిన హైదరాబాద్!...

డ్రోన్ల ద్వారా ఆహార పంపిణీ

నగరంలో మూసీ నది ఉగ్రరూపం

చాదర్‌ఘాట్, పురానాపూల్, ఎంజీబీఎస్, మూసారాంబాగ్ ప్రాంతాలను ముంచెత్తిన వరద

సహాయక చర్యల్లో హైడ్రా, రెవెన్యూ, ఎన్డీఆర్ఎఫ్

భారీ వర్షాలతో పాటు ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌ల నుండి నీటిని విడుదల చేస్తుండటంతో మూసీ నది ఉగ్రరూపం దాల్చింది. దీంతో నగరంలోని పలు ప్రాంతాలు నీట మునిగాయి. చాదర్‌ఘాట్, పురానాపూల్, ఎంజీబీఎస్, మూసారాంబాగ్ తదితర ప్రాంతాలను వరద ముంచెత్తింది. లోతట్టు ప్రాంతాలు పూర్తిగా నీట మునిగాయి. దీంతో అధికారులు డ్రోన్ల ద్వారా బాధితులకు ఆహారం, మంచినీరు అందిస్తున్నారు. హైడ్రా, రెవెన్యూ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, జీహెచ్ఎంసీ సమన్వయంతో సహాయక చర్యలు చేపట్టాయి. హైడ్రా కమిషనర్ రంగనాథ్ వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు.

### మంజీరా నదికి పోటెత్తుతున్న వరద

సంగారెడ్డి, మెదక్ జిల్లాలను మంజీరా నది వరద వణికిస్తోంది. సింగూరు, మంజీరా బ్యారేజీల నుంచి మంజీరా నదికి భారీ వరద వస్తోంది. మంజీరా ఉగ్రరూపానికి ఏడుపాయల వనదుర్గా ఆలయం గత కొన్ని రోజులుగా వరద నీటిలోనే ఉంటోంది. వరద ధాటికి ఆలయం వద్ద ప్రసాదాల పంపిణీ షెడ్డు కొట్టుకుపోయింది. అమ్మవారి ఆలయానికి వచ్చే దారులన్నీ మూసివేశారు. నదీ పరీవాహక ప్రాంతాల్లో వేలాది ఎకరాల్లో పంట నీట మునిగింది.